# బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

- బ్రహ్మాండమైన మేనిఫెస్టోతో ప్రతిపక్షాల దిమ్మతిరుగుతుంది..
- నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు రెడ్యానాయక్
- బహిరంగ మార్కెట్‌లో టికెట్లు అమ్ముకుంటున్న కాంగ్రెస్
- మంత్రి సత్యవతిరాథోడ్


బండ భిక్షంరెడ్డిని పరామర్శిస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్

నర్సింహులపేట, అక్టోబర్ 14 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టనున్న మేనిఫెస్టోతో ప్రతిపక్షాల దిమ్మతిరగడం ఖాయమని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమశాఖల మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో మాజీ సర్పంచ్ బండ భిక్షంరెడ్డి బైపాస్ సర్జరీ చేసుకొని ఇంటికి రాగా, శనివారం మంత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. 2006లో నర్సింహులపేట జడ్పీటీసీగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌రావు ఆహ్వానం మేరకు మండల ప్రజలు గొప్పగా ఆశీర్వదించి రాజకీయ పునర్జన్మనిచ్చిన నాయకులు బండ భిక్షంరెడ్డి, కొమ్మినేని రవీందర్‌న్నారు. 2014లో మేనిఫెస్టోలో ప్రకటించిన దానికంటే సీఎం కేసీఆర్ ఎంతో చేశారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ 6 హామీలిస్తే.., బీఆర్ఎస్ సర్కారు ఇప్పటికే 106 హామీలిచ్చి అమలు చేస్తున్నదన్నారు. మాట ఇస్తే అమలు చేసే గొప్ప నాయకుడు కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా బ్రహ్మాండమైన మెజార్టీ రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో మళ్లీ 2018 ఫలితాలే పునరావృతమవుతాయని, బడాయి మాటలు చెప్పే బీజేపీ, కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఆరు హామీలను ఇస్తున్నదని, అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనైనా అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీఆర్ఎస్ పథకాలను కాపీ కొడుతున్నదన్నారు. బ్రహ్మాండంగా బీఆర్ఎస్ మేనిఫెస్టో రాబోతున్నదని, ఇప్పటికే 105 మంది అభ్యర్థులను ప్రకటించినట్లు చెప్పారు. రాష్ట్రంలో 100 సీట్లకు తగ్గకుండా బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా ప్రజల స్థితిగతులు మారలేదని, కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ప్రజలు బాగుపడుతున్నారని చెప్పారు. మాట ఇస్తే మడమ తిప్పని నాయకుడు సీఎం కేసీఆర్ అని, ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేసి చూపించాడని అన్నారు. బీఆర్ఎస్ డోర్నకల్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడని తెలిపారు. రెడ్యానాయక్ గెలుపు కోసం ముందుటామన్నారు. వర్గాలు ఏమీలేవని, మాకందరికీ కేసీఆరే బాస్ అని అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో అసంతృప్తులు లేరని, అందరం ఏకతాటిపై నిలిచి రెడ్యా గెలుపు కోసం కష్టపడుతామన్నారు. బీసీ బందు, దళితబంధు అడగకుండానే అమలు చేసిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. బీసీలు పాలిస్తున్న రాష్ట్రాల్లో బిసిబంధు లేదని, దళితులు పాలిస్తున్న రాష్ట్రాల్లో దళితబంధు లేదని, తెలంగాణలో సీఎం కేసీఆర్ మాత్రమే ఇవన్నీ అమలు చేస్తున్నారని అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిగా మారిందన్నారు. గుంటనక్కల మాదిరిగా బహిరంగ వేలంలో రేవంత్‌రెడ్డి టికెట్లు వేలం వేస్తున్నారని స్వయంగా ఆ పార్టీ సీనియర్ నాయకుడు పొన్నాల లక్ష్మయ్య చెబుతున్నారని అన్నారు. అబద్దాల కాంగ్రెస్, బీజేపీని నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరన్నారు. జాతీయ నాయకులు సోనియగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ తెలంగాణకు వచ్చి పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీనా.., లేక ప్రాంతీయ పార్టీనో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. తెలంగాణ పథకాలను కాపీ కొడుతున్నారు తప్పా.. నూతనంగా సొంతంగా ఒక్క పథకం కూడా ప్రకటించలేని బీజేపీ రాష్ట్రంలోని ప్రజలకు ఏం మేలు చేస్తుందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కొమ్మినేని రవీందర్, వెంకటనారాయణగౌడ్, ఖాజా మియా, రవీందర్, రాముగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, రఘు, వీరన్న, కీమా, సతీశ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.


కేసముద్రం విలేజ్‌లో మహిళలతో కలిసి కోలాటమాడుతున్న ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్
- కేసముద్రం విలేజ్‌లో మహిళలతో కలిసి కోలాటమాడిన ఎమ్మెల్యే

కేసముద్రం, అక్టోబర్ 14 : బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని కేసముద్రం విలేజ్ గ్రామంలో శనివారం ఆయన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలతో కలిసి కోలాటమాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగను మన ఆడబిడ్డలు ఎంతో సంబురంతో జరుపుకుంటారని అన్నారు. పూలను పూజించే గొప్ప సంస్కృతి మనదన్నారు. రాష్ట్రంలోని ప్రజలు అన్ని పండుగలను సంతోషంగా జరుపుకోవాలనే సీఎం కేసీఆర్ కానుకలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ ఓలం చంద్రమోహన్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, మార్కెట్ చైర్‌పర్సన్ నీలం సుహాసిని, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు, నాయకులు నీలం దుర్గేశ్, సర్పంచ్ ఎన్నమల ప్రభాకర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సట్ల వెంకన్న, ఎంపీటీసీ కొమ్ము స్వాతి, ఎమ్మెల్యే కుమారుడు, కుమార్తె సూర్యచంద్ర, తేజస్విణి, నాయకులు కముటం శ్రీనివాస్, రడం శ్రీనివాస్, గుగులోత్ వీరూనాయక్, మేకల సురేశ్, శ్రీనివాస్, స్వామి, వీరేశ్, భీమానాయక్ పాల్గొన్నారు.


మహబూబాబాద్ పట్టణంలోని రామాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


మహబూబాబాద్ పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో..




# పుడమిపై పూల సింగిడి

- తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి..
- ఆడిపాడిన ఆడబిడ్డలు


తొర్రూరులోని పెద్ద చెరువు వద్ద బతుకమ్మతో ఉషాదయాకర్


తొర్రూరులో పెద్ద చెరువు వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు


గూడూరులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు